# తుమ్మిడిహెట్టికి అభ్యంతరం లేదు.. కమిటీ వేయండి

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ నీటి అవసరాలకు సహకరిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కేంద్ర జలసంఘం అధ్యయనంతో పాటు రెండు రాష్ట్రాల అధికారులతో కూడిన కమిటీ అన్ని అంశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు. ముంపు, ప్రభావిత ప్రాంతానికి సంబంధించి ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్ వేదికగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

### ఫడణవీస్ హామీ ఇచ్చారు

తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంపు అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?తో చర్చలు చాలా ఫలవంతంగా ముగిశాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి తమ ప్రతిపాదనను పెద్ద హృదయంతో పరిశీలించారని ఫడణవీస్?కు కృతజ్ఞతలు చెప్పారు. సాంకేతిక అంశాలతో పాటు ముంపు అంశాలపై అధ్యయనం చేసేందుకు అధికారుల కమిటీ ఏర్పాటు చేసేందుకు ఇరువైపులా అంగీకారం కుదిరిందని అన్నారు. మహారాష్ట్ర, అక్కడి ప్రజల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటూనే జాతీయ దృక్పథంతో ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, ప్రత్యేకించి గిరిజనుల జీవితాలను మార్చేందుకు తన వంతు సహకరిస్తానని ఫడణవీస్ హామీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిపాదనలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు.

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి

రాష్ట్ర ప్రతిపాదనపై మహారాష్ట్ర సీఎం సానుకూలంగా స్పందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. సమావేశం ప్రారంభంలో ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన ఆయన సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందలేదన్నారు. ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను పేర్కొన్నారు. ఆదిలాబాద్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, ఎస్బీ చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి వివిధ దశల్లో ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. ఐదు దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగినప్పటికీ ఆశించిన పురోగతి లేదని తెలిపారు. 2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందన్న ఆయన ఆ ఎత్తుతో నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని వివరించారు.



### 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట

ప్రాజెక్టు నిర్వహణ వ్యయం కూడా ముఖ్యమైన అంశమని, గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమని వివరించారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాల పరంగా ఈ ప్రతిపాదనకు ఉన్న ప్రాధాన్యాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అక్కడ అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. వెనుకబడిన అటవీ ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొన్నారు. కుమురం భీం సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాట కాలం నుంచి ఆ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

### గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు

దశాబ్దాలుగా వారి ఆకాంక్షలు నెరవేరలేదన్న రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదన్నా సీఎం రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్న ఆయన పరస్పర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన దేవేంద్ర ఫడణవీస్ తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోమారు పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని మహారాష్ట్ర సీఎం తెలిపారు. అయితే, తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు.

### ప్రతికూల ప్రభావం లేకపోతే

మహారాష్ట్రకు, తమ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు అభ్యంతరం లేదని ఫడణవీస్ తెలిపారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్నేహభావం, సోదరభావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర పలు అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుందని గుర్తుచేశారు. పరస్పర చర్చలు, సహకారంతో ఆయా సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని వివరించారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయంలో కేంద్ర జలసంఘం తన పరిధిలో అవసరమైన అధ్యయనాలు చేపడుతుందని, సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందని అన్నారు. ఈలోపు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలని అన్నారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించి ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఆహ్వానం

దేశంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని గిరిజనులు, ఆదివాసీలు, అభివృద్ధి అవకాశాలు అందని వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్?లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన ఫడ్నవీస్ సదస్సులో పాల్గొనేందుకు ఆసక్తి ఉందని, హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

# హేట్ స్పీచ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన హేట్ స్పీచ్ బిల్లును ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. బిల్లులోని పలు నిబంధనలు రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, రాజకీయ విమర్శలకు విఘాతం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు శాసనసభ సెలక్ట్ కమిటీ ఛైర్మన్?కు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ సవివరమైన మెమోరాండం సమర్పించారు.

### స్పష్టమైన నిర్వచనాలు లేవు

హేట్ స్పీచ్, హేట్ క్రైమ్స్‌ను నిరోధించడంలో తమ పార్టీకి అభ్యంతరం లేదని స్పష్టం చేసిన బీఆర్ఎస్ హింసకు ప్రేరేపించే ప్రసంగాలు, వ్యక్తులపై దాడులను అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందేనని పేర్కొంది. అయితే, బిల్లులోని నిర్వచనాలు విస్తృతంగా ఉండటం, నేర నిర్ధారణకు స్పష్టమైన ప్రమాణాలు లేకపోవడం, అధికారులకు విస్తృత అధికారాలు కల్పించడం వల్ల చట్టం దుర్వినియోగమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. బిల్లులోని 'హేట్ స్పీచ్', 'శత్రుత్వం', 'ద్వేషం', 'అసౌకర్యం కలిగించే వ్యాఖ్యలు' వంటి పదాలకు స్పష్టమైన నిర్వచనాలు లేవని అభ్యంతరం తెలిపింది. రాజకీయ విమర్శలు, ప్రభుత్వ విధానాలపై అసమ్మతి, మీడియా కథనాలు, ప్రజా సమస్యలపై చర్చలను కూడా నేరాల పరిధిలోకి తీసుకొచ్చే ప్రమాదం ఉందని పేర్కొంది. కేవలం విమర్శాత్మక వ్యాఖ్యలు చేసినంత మాత్రాన వాటిని నేరంగా పరిగణించకూడదని, హింసకు ప్రేరేపించే ఉద్దేశం, నిర్దిష్ట సందర్భం, వాస్తవమైన హాని జరిగే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ సూచించింది.

### దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉంది

రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కల్పించిన భావప్రకటనా స్వేచ్ఛను పరిరక్షించాల్సిన అవసరాన్ని బీఆర్ఎస్ పేర్కొంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులను ప్రస్తావించిన ఆ పార్టీ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు, రాజకీయ అసమ్మతిని వ్యక్తం చేసే స్వేచ్ఛ కీలకమని పేర్కొంది. బిల్లులో ప్రతిపాదించిన శిక్షలు, అరెస్టు అధికారాలు, ముందస్తు నిరోధక చర్యలపై కూడా బీఆర్ఎస్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొన్ని నిబంధనల ప్రకారం నాన్ బెయిలబుల్ నేరాలు, వారెంట్ లేకుండా అరెస్టు చేసే అవకాశం, ముందస్తు నిరోధక ఆదేశాలు అమలులోకి వస్తే అవి రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలపై దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ప్రభుత్వ అధికారుల విచక్షణాధికారాలకు పరిమితులు ఉండాలని, అరెస్టులకు స్పష్టమైన కారణాలు, న్యాయపరమైన పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని సూచించింది. తప్పుడు లేదా రాజకీయ ప్రేరేపిత ఫిర్యాదులకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల హక్కులను కాపాడాలని పేర్కొంది.

### 30 రోజుల గడువు ఇవ్వాలి

హేట్ స్పీచ్ బిల్లును యథాతథంగా ఆమోదించకుండా ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ కోరింది. ఒకవేళ బిల్లును కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తే, అందులో సమగ్ర మార్పులు చేయాలని సూచించింది. హింసకు ప్రేరేపించే ఉద్దేశంతో కూడిన ప్రసంగాలకే చట్టాన్ని పరిమితం చేయడం, హేట్ స్పీచ్‌ను ఇతర నేరాల నుంచి స్పష్టంగా వేరు చేయడం, అరెస్టులు, నిరోధక చర్యలకు న్యాయపరమైన రక్షణ కల్పించడం వంటి ప్రతిపాదనలను బీఆర్ఎస్ పార్టీ చేసింది. బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణకు కనీసం 30 రోజుల గడువు ఇవ్వాలని కోరింది. తెలుగు, ఉర్దూతో పాటు ఆంగ్లంలోనూ బిల్లును అందుబాటులో ఉంచాలని జర్నలిస్టులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ ప్రతినిధులు, సాంకేతిక రంగ నిపుణుల అభిప్రాయాలను సెలెక్ట్ కమిటీ సేకరించాలని విజ్ఞప్తి చేసింది.

# అర్నాబ్ తుపాను ప్రభావం - తెలంగాణకు భారీ వర్ష సూచన

వర్షాలు లేక ఎండిపోతున్న పంటలు చూసి అల్లాడుతున్న రైతులకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం శుభవార్త చెప్పింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నాబ్ తుపాను ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రేపు, ఎల్లుండి వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. రేపు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమ కొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటలకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

### పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలను జారీ

ఎల్లుండి ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతిభారీ వర్షం పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.



### ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటే అవకాశం

అర్నాబ్ తుఫాను సాయంత్రానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉంది. అనంతరం, రేపటికి అదే ప్రాంతంలో అతి తీవ్ర తుఫానుగా బలపడే అవకాశం ఉంది. ఆ తరువాత ఈ తుఫాను వాయువ్య దిశగా కదులుతూ, ఎల్లుండి ఉదయం నుంచి మధ్యాహ్నానికి ముందు సమయంలో ఏపీలోని బాపట్ల, విశాఖపట్నం మధ్య, యానాం సమీపంలో ఆంధ్రప్రదేశ్, యానాం తీరాలను దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో ఇది అతి తీవ్ర తుఫానుగా ఉండే అవకాశం ఉంది. ఆ సమయంలో గరిష్ఠంగా నిరంతర గాలుల వేగం గంటకు 115--125 కి.మీ. ఉండవచ్చు. గాలుల వేగం అప్పుడప్పుడు గంటకు 140 కి.మీ. వరకు పెరిగే అవకాశం ఉంది.

### అప్రమత్తమైన టీజీఎస్‌పీడీసీఎల్

తుఫాను ప్రభావంపై టీజీఎస్‌పీడీసీఎల్ అప్రమత్తమైంది. అత్యవసర మరమ్మతులకు సిబ్బంది, సామగ్రి సిద్ధం చేయాలని ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి.పాటిల్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. తుఫాను ప్రభావంతో ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎండీ జితేశ్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయకుండా, అత్యవసర విధులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది, వాహనాలు, మరమ్మతు సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, సర్కిల్, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను అప్రమత్తంగా ఉంచి క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో వేగంతో పాటు భద్రతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దని, వాటికి దూరంగా ఉండి వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అంతరాయాలపై ఫిర్యాదుల కోసం 1912 టోల్‌ఫ్రీ నంబర్?ను సంప్రదించాలని సూచించారు.

# మాకూ కావాలి ఓ జాబ్ కార్డు!

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు, వ్యవసాయ పనులు తగ్గుతాయన్న ఆందోళన గ్రామీణ ప్రజలను ఉపాధి హామీ పనుల వైపు మళ్లిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం జీరాంజీ పథకం కింద కొత్త జాబ్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టింది. ఈ ప్రక్రియకు గ్రామీణ కుటుంబాల నుంచి స్పందన లభిస్తోంది. ఈ నెల ప్రారంభం నుంచి కొత్త జాబ్ కార్డుల కోసం 2,25,302 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో ఇప్పటివరకు 39,188 కుటుంబాలకు కార్డులు జారీ చేసినట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటి ద్వారా 1,90,184 మంది లబ్ధి పొందనున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల సాగు తగ్గితే వ్యవసాయ కూలీలకు పనులు దొరకడం కష్టమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. యాసంగి సాగుపైనా అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో గ్రామీణులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంపై దృష్టి సారించింది.

### కొత్త కార్డుల కోసం భారీగా దరఖాస్తులు

18 ఏళ్లు నిండినా ఇప్పటివరకు జాబ్ కార్డులు పొందని వారికి కొత్తగా కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గ్రామాల్లో చాటింపు వేయించి పంచాయతీ కార్యదర్శుల ద్వారా దరఖాస్తులను ఆహ్వానించారు. రాష్ట్రంలోని 12,760 గ్రామాల నుంచి 2,25,302 కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. ఇప్పటివరకు జారీ చేసిన కార్డుల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 2,800 కుటుంబాలకు కార్డులు అందినట్లు సమాచారం. ఆదివాసీ, గిరిజన కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం తాజాగా ఆదేశించింది. దీంతో ఆయా ప్రాంతాల్లో కొత్త కార్డుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. కొత్తగా జారీ చేస్తున్న కార్డులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 52,51,582 కుటుంబాలకు చెందిన సుమారు 1.02 కోట్ల మంది జాబ్ కార్డులు పొందినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

### ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్

జీరాంజీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులను విస్తృతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కూలీల సమీకరణ, పనుల కేటాయింపు, పనుల నిర్వహణను పర్యవేక్షించేందుకు ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు నిర్ణయించాయి. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మేట్లను ఎంపిక చేయాలని జిల్లాల గ్రామీణాభివృద్ధి అధికారులకు ఆదేశాలు జారీ చేశాయి. ప్రస్తుతం గ్రామాల్లో కూలీలను గుర్తించడం, పనులకు తీసుకెళ్లడం వంటి బాధ్యతలను క్షేత్ర సహాయకులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ అర్హులైన వారందరికీ అవసరమైన స్థాయిలో ఉపాధి అందడం లేదని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో మేట్ల నియామకంతో పనుల నిర్వహణను మరింత సమర్థంగా చేపట్టాలని నిర్ణయించారు. ఎంపిక చేసిన మేట్ల వివరాలను జిల్లాల వారీగా నివేదించాలని, వారి విధులు, బాధ్యతలపై మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇవ్వాలని అధికారులు సూచించారు.

### వర్షాభావ పరిస్థితులతో ఉపాధిపై ఆశలు

ఈ సీజన్‌లో తగిన వర్షాలు కురవకపోతే వ్యవసాయ పనులకు ఆటంకం కలగడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోయే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామీణ కుటుంబాలకు ఉపాధి హామీ పనులు కీలకంగా మారనున్నాయి. ఈ నేపథ్యంలో జీరాంజీ పథకాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. గతేడాదితో పోలిస్తే ఈసారి పని దినాలు 25 శాతం పెరగడం, అదనంగా 95 రకాల పనులను చేర్చడం గ్రామీణ కూలీలకు కొంత మేర ప్రయోజనం కలిగించే అవకాశముంది. కొత్త జాబ్ కార్డుల జారీ, మేట్ల నియామకం, పనుల విస్తరణ ద్వారా అర్హులైన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది

# తెలంగాణలో వడ్లకు రికార్డు ధర..

-మొదటిపేజీ తరువాయి

పోలిస్తే సుమారు 14 శాతం తగ్గడం, ఎల్ నినో ప్రభావం వంటి కారణాలతో దిగుబడిపై అంచనాలు మారాయి. ఇదే సమయంలో కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రైవేట్ వ్యాపారులు, రైస్ మిల్లర్ల నుంచి భారీ డిమాండ్ ఏర్పడింది. కొందరు వ్యాపారులు రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీ పంటను కొనుగోలు చేస్తుండటంతో బహిరంగ మార్కెట్‌లో పోటీ పెరిగింది. ఫలితంగా, ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

### ప్రభుత్వానికి సవాల్.. వినియోగదారులపై భారం

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే బహిరంగ మార్కెట్ ధర చాలా ఎక్కువగా ఉండటం గమనార్హం. ప్రభుత్వం ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2,461 మద్దతు ధర ప్రకటించగా, ఎంపిక చేసిన 7 సన్న రకాలకు రూ. 500 బోనస్ ఇస్తోంది. దీంతో ప్రభుత్వానికి అమ్మితే రైతుకు గరిష్ఠంగా రూ. 2,961 లభిస్తుంది. అయితే, బహిరంగ మార్కెట్‌లో రూ. 3,500 ధర పలుకుతుండటంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడటం లేదు. ఇది ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) కోసం సన్న బియ్యాన్ని సేకరించాలనుకుంటున్న ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. మరోవైపు, ఈ ధరల పెరుగుదల ప్రభావం సామాన్య వినియోగదారులపై పడుతోంది. రిటైల్ మార్కెట్‌లో సన్న రకం బియ్యం కిలో ధర రూ. 90 నుంచి రూ. 100కి చేరింది.

### రైతుల హర్షం.. ప్రభుత్వ స్పందన

"వరికి ఒక్కసారిగా ఇంత ధర పెరుగుతుందని అనుకోలేదు. పెరిగిన ధరలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది" అని ఓ రైతు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, సన్న రకం బియ్యం ధరల పెరుగుదలకు ఎల్ నినో ప్రభావమే కారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో తాను సన్న రకం వరి సాగును ప్రోత్సహించినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఇప్పుడు దాని ప్రయోజనం రైతులకు అందుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం 'జై శ్రీరామ్' రకంతో పాటు, ఆర్ఎన్ఆర్ వంటి ఇతర సన్న రకాలకు కూడా క్వింటాలుకు రూ. 4,300 వరకు ధర పలుకుతోంది. రాబోయే నవంబర్, డిసెంబర్ నెలల్లో పంట కోతలు పూర్తిస్థాయికి చేరిన తర్వాత ధరల తీరు ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# కొడంగల్‌లోని రేడియల్ రోడ్డు నిర్మాణానికి చకచకా అడుగులు

కొడంగల్ నియోజకవర్గంలో రేడియల్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో నిర్మించనున్న ఈ 81 కిలోమీటర్ల పొడవైన రహదారి బుద్వేల్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నుంచి ప్రారంభమై షాబాద్, పరిగి, దోమ మండలాల మీదుగా దుద్యాల మండలంలోని హకీంపేటను కలుపుతూ నాచారం వరకు సాగనుంది. 75 మీటర్ల వెడల్పుతో 6 లేన్ల రహదారిగా నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే దుద్యాల మండలంలోని హకీంపేట, పోలేపల్లిలో 99 ఎకరాలు అలాగే పరిగి నియోజకవర్గంలో మరో 400 ఎకరాల భూమిని సేకరించారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.3,295 కోట్లు వెచ్చించనున్నారు. ఈ రహదారి నిర్మాణ బాధ్యతలను హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ)కి అప్పగించారు. ఏడాదిన్నర కాలంలోనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నవంబర్ 9న ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరగనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్?ఆర్?ఆర్?) రెండూ కొడంగల్ నియోజకవర్గానికి అనుసంధానం కానున్నాయి.

### మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు శ్రీకారం

ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా దుద్యాల మండలంలో సుమారు 1,300 ఎకరాల విస్తీర్ణంలో మల్టీపర్పస్ ఇండస్ట్రీయల్ కారిడార్‌ను ఏర్పాటు చేసే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పరిగి మండలంలోని రాపోల్, కాండ్లాపూర్‌లో ఇండస్ట్రీయల్ పార్కు, షాబాద్ మండలంలో కారిడార్, దోమ మండలంలో అందుబాటులోకి రానున్న పారిశ్రామిక జోన్‌ను దృష్టిలో ఉంచుకొని దీన్ని నిర్మిస్తున్నారు. శంషాబాద్ ఎయిర్?పోర్టు నుంచి కనెక్టివిటీ ఉండటంతో ఇక్కడి పరిశ్రమలకు అవసరమైన ముడిసరకు సులభంగా, వేగంగా చేరనుంది.

### మూడు జిల్లాలను కలుపుతూ

జాతీయ రహదారి 167ను కలుపుతూ మూడు జిల్లాల గుండా వెళ్లేలా కొత్త రహదారిని నిర్మించనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని బుద్వేల్ నుంచి షాబాద్, కొందుర్గు, పరిగి, చౌదరిగూడెం, దోమ మండలాల మీదుగా సాగుతూ దుద్యాల మండలంలోని పోలెపల్లి, హకీంపేటలను కలుపుతూ, నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలం నాచారం వరకు సాగనుంది.

# అవకాశవాద రాజకీయ నాయకులకు ఆదిలాబాద్ రాజకీయాల్లో స్థానం లేదు

- కేటీఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ నే చదివిన బహిష్కృత నేత
- చేల్లని రూపాయల్ని ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తున్న కేటీఆర్
- మళ్లీ వచ్చేది ప్రజా ప్రభుత్వమే
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తయారు చేసే ఫ్యాక్టరీ లాంటిది
- ఉనికి కోసమే సభ నిర్వహిస్తున్న బీఆర్ఎస్
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి



**సికె.న్యూస్.. ప్రతినిధి. అదిలాబాద్:**ఆదిలాబాద్ జిల్లాలో అవకాశవాద రాజకీయాలకు స్థానం లేదని, మళ్లీ వచ్చేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు బోథ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసి, డిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేసిన వ్యక్తికి, రాజకీయ నిబద్ధత లేని వ్యక్తికి కాంగ్రెస్ అగ్ర నేతలను విమర్శించే అర్హత లేదని, వ్యక్తిగత అవసరాల కోసం పార్టీలు మారే వారిని ప్రజలు తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు బలపరుస్తున్నారని వచ్చే ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు రైతుల గురించి, ఆదిలాబాద్ జిల్లా గురించి కనీస అవగాహన లేని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రైతులను మరొకసారి మోసం చేయడానికి రైతు గర్జన పేరుతో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రకృతి తెచ్చిన కరువుకు కాంగ్రెస్ కారణమనడం హాస్యాస్పదం అని విమర్శించారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మెరుగు భోజన్న, కుచులాపూర్ గ్రామ సర్పంచ్ మైలి నారాయణ, ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దుల అరుణ్ రెడ్డి, బోత్ మండల ప్రధాన కార్యదర్శి చౌహాన్ దేవిదాస్, మందబోగుడ గ్రామ అధ్యక్షుడు అనిల్ కుమార్, పట్నాపూర్ గ్రామ అధ్యక్షుడు మడావి జలపతి,సీనియర్ వార్డు సభ్యులు లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# చిన్నమండవ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వేని

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- చింతకాని తాసిల్దార్ కరుణ శ్రీ .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో రీసర్వే గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు తో కలిసి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కరుణశ్రీ మాట్లాడుతూ గ్రామంలోని ముందుగా సరిహద్దులు నిర్వహిస్తామని, రీ సర్వేపై రైతులకు ముందుగా సమాచారం తెలియజేస్తామ న్నారు. సర్వే సమయంలో తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు,సర్వే ప్రక్రియలో ఎలాంటి తప్పులు దొర్లకుండా రెవెన్యూ సిబ్బందికి రైతులు గ్రామస్థులు సహకరించాలని కోరారు. రీ-సర్వే పూర్తయిన అనంతరం అర్హులైన ప్రతి రైతుకు నూతన రైతు పాస్‌బుక్కులు మంజూరు చేస్తామని తెలిపారు. చిన్నమండవ పోలంపల్లి గ్రామాల మధ్య సరిహద్దు పరిశీలించారు..కార్యక్రమం లో చిన్నమండవ గ్రామ సర్పంచ్ పర్చ రామచంద్రరావు, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ,రెవెన్యూ అధికారి షేక్ లాల్ జాన్ పాషా , రెవెన్యూ సర్వేయర్ నవీన్ గ్రామ రైతులు మరిదు లక్ష్మీనారాయణ, మోర్ల కృష్ణ, మరిదు రామకృష్ణ కాశీమాల వేణు పర్చగని బ్రహ్మం ,గుండ్ల చంటి, గుండ్ల నాగరాజ్ గుండ్ల మహేష్ గుండ్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు..

# వనపర్తిలో జాబ్ మేళా.. నిరుద్యోగ యువతకు శుభవార్త

28న లిటిల్ విల్లే పాఠశాలలో ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ




**వనపర్తి, అక్టోబర్ 26:**వనపర్తి జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పన శాఖ శుభవార్త తెలిపింది. వనపర్తి, హైదరాబాద్ మరియు మహబూబ్ నగర్ లోని కంపెనీలలో శిక్షణ మరియు ఉపాధి కల్పించుటకు జిల్లా ఉపాధికల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీ.యస్.చరణ్ దీప్ తెలిపారు.ఈ జాబ్ మేళా వనపర్తి పట్టణంలోని పెబ్బేర్ రోడ్, భగీరథ కాలనీలోని లిటిల్ విల్లే (ఏ ప్రీమియం స్కూల్) నందు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు.ఇట్టి జాబ్ మేళాలో పాల్గొను నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండవలెనని, విద్యార్హత ూాజ/×త్వతీ/ూాఅం ణవస్త్రతీవవ కలిగి ఉండవలెనని తెలిపారు. జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం వనపర్తి, హైదరాబాద్ మరియు మహబూబ్ నగర్ నందు వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడునని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

పాల్గొనే కంపెనీలు:

1. పేటీఎం కంపెనీ 2. అపోలో కంపెనీ 3. శ్రీ విజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 4. పి.ఎం.కె.కె. వనపర్తి 5. క్విక్ హైర్ కన్సల్టెన్సీ

మరిన్ని వివరాలకు ఫోన్ నెం: 7799073053 ను సంప్రదించాలని సూచించారు.

# వాల్మీకికి మహర్షి ఆశయాలు ఆదర్శాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

- రామాయణ రచనతో మానవాళికి మార్గదర్శి
- బిజెపి పార్టీ మండల నాయకులు గోపి నాయుడు



**సీకే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** :చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నంబావి మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గోపి నాయుడు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి భారతీయ సంస్కృతి, సాహిత్య చరిత్రలో చిరస్మరణీయమైన మహనీయుడు. ఆయనను ఆదికవిగా పిలుస్తారు. ప్రపంచానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవత్వం వంటి గొప్ప విలువలను చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని ఈ సందర్భంగా గోపి నాయుడు గుర్తు చేశారు.

**వాల్మీకి మహర్షి గురించి ముఖ్యమైన విషయాలు**

ఆదికవిగా గుర్తింపు వాల్మీకి మహర్షి సంస్కృతంలో రామాయణ మహాకావ్యాన్ని రచించారు. అందుకే ఆయనను ఆదికవిగా, అంటే మొదటి కవిగా గౌరవిస్తారు. ఆయన రచించిన రామాయణం భారతీయ సాహిత్యానిక అమూల్యమైన సంపద.రామాయణ మహాకావ్య రచయిత వాల్మీకి రామాయణం శ్రీరాముడి జీవితాన్ని, సీతాదేవి పాతివ్రత్యాన్ని, లక్ష్మణుడి సోదర ప్రేమను, హనుమంతుడి భక్తిని, భరతుడి త్యాగాన్ని వివరిస్తుంది. ధర్మబద్ధమైన జీవితం ఎలా ఉండాలో ఈ మహాకావ్యం తెలియజేస్తుంది.

పరివర్తనకు ప్రతీక వాల్మీకి మహర్షి జీవితానికి సంబంధించిన సంప్రదాయ కథనాల్లో, ఆయన గతంలో రత్నాకరుడనే పేరుతో జీవించారని, నారద మహర్షి బోధనతో ఆధ్యాత్మిక మార్గంలోకి వచ్చారని చెబుతారు. తపస్సు, జ్ఞానం ద్వారా మహర్షిగా ఎదిగిన ఆయన కథ మనిషి తన జీవితాన్ని మార్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవచ్చనే సందేశాన్ని అందిస్తుంది.

ధర్మం, సత్యానికి ప్రతీక వాల్మీకి రామాయణం ద్వారా ధర్మం, నిజాయితీ, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సోదర ప్రేమ, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలు తరతరాలకు అందాయి.

లవకుశులకు మార్గదర్శి రామాయణ సంప్రదాయం ప్రకారం, వాల్మీకి మహర్షి ఆశ్రమంలో సీతాదేవి నివసించినప్పుడు లవకుశులు పెరిగారు. వారికి విద్యాబుద్ధులు నేర్పి, రామాయణ గానాన్ని అభ్యసింపజేసిన గురువుగా వాల్మీకి మహర్షి ప్రసిద్ధి చెందారు.

సమాజానికి గొప్ప సందేశం వాల్మీకి మహర్షి జీవితం మనిషి పుట్టుక కంటే అతని ఆలోచనలు, ఆచరణ, జ్ఞానం, వ్యక్తిత్వం ముఖ్యమని గుర్తుచేస్తుంది. కృషి, పట్టుదల, ఆత్మపరిశీలనతో జీవితంలో గొప్ప మార్పు సాధ్యమని ఆయన కథ స్ఫూర్తినిస్తుంది.

**వాల్మీకి మహర్షి జయంతి ప్రాముఖ్యత**

వాల్మీకి మహర్షి జయంతి ఆయన జ్ఞానాన్ని, సాహిత్య సేవను, ఆధ్యాత్మిక సందేశాన్ని స్మరించుకునే పవిత్రమైన సందర్భం. ఈ రోజున ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించడం, జయంతి వేడుకలు నిర్వహించడం, ఆయన బోధనలను ప్రజలకు తెలియజేయడం వంటి కార్యక్రమాలు చేస్తున్నాము అని ఈ సందర్భంగా గోపి నాయుడు అన్నారు. ఆయన రచించిన రామాయణం కేవలం ఒక ఇతిహాసం మాత్రమే కాదు. అది మానవ జీవితానికి దిశానిర్దేశం చేసే ధర్మగ్రంథంగా అనేక తరాలకు స్ఫూర్తినిస్తోంది.

**వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రత్యేక సందేశం**

"అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు.. అధర్మం నుంచి ధర్మం వైపు.. నిరాశ నుంచి ఆశ వైపు నడిపించే మహనీయుడు వాల్మీకి మహర్షి. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన బోధనలు సమాజానికి శాశ్వత మార్గదర్శకం."

వాల్మీకి మహర్షి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సత్యం, ధర్మం, న్యాయం, సమానత్వం, మానవత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని ఈ సందర్భంగా గోపి నాయుడు తెలియజేశారు.

**వాల్మీకి మహర్షి జయంతి శుభాకాంక్షలు**

ఆదికవి వాల్మీకి మహర్షి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ఆయన బోధనలు ప్రతి ఒక్కరికీ సన్మార్గాన్ని చూపాలని ఆకాంక్షిస్తూ.. గోపి నాయుడు చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వాల్మీకి మహర్షి జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రభుత్వంలోని ముఖ్యమైన 26 శాఖలు

ప్రభుత్వ శాఖ పేరు

1 రెవెన్యూ శాఖ (=వజవఅబవ)
2 పోలీస్ శాఖ (ూశీశ్రీఅఎవ / ఎశీఎవ)
3 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద టౌన్ ప్లానింగ్
4 పంచాయతీరాజ్ శాఖ
5 గ్రామీణాభివృద్ధి శాఖ
6 రోడ్లు ద భవనాల శాఖ (=దదీ)
7 ఇరిగేషన్ శాఖ
8 విద్యాశాఖ (ూఎష్ట్రశీశీశ్రీ జుఎబఝఅశీఅ)
9 ఉన్నత విద్యాశాఖ
10 వైద్య ఆరోగ్య శాఖ
11 వ్యవసాయ శాఖ
12 ఉద్యానవన శాఖ
13 పశుసంవర్ధక శాఖ
14 అటవీ శాఖ
15 విద్యుత్ శాఖ
16 కార్మిక శాఖ
17 పరిశ్రమలు ద వాణిజ్య శాఖ
18 ఆహార, పౌరసరఫరాల శాఖ
19 స్టాంప్స్ ద రిజిస్ట్రేషన్ శాఖ
20 గనులు ద భూగర్భశాఖ
21 ఎక్సైజ్ శాఖ
22 రవాణా శాఖ
23 సాంఘిక సంక్షేమ శాఖ
24 బీసీ సంక్షేమ శాఖ
25 గిరిజన సంక్షేమ శాఖ
26 మహిళా, శిశు సంక్షేమ శాఖ

# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారితో, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గారితో డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ భేటీ



## ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం, నామినేటెడ్ పదవులపై చర్చ

**సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్:**హైదరాబాద్ : టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ప్రభుత్వ సలహాదారు శ్రీ సుదర్శన్ రెడ్డి గారిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు లిడా. నరేష్ జాదవ్ లి మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన రాజకీయ పరిస్థితులు, జిల్లా సమీక్ష సమావేశం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, రాబోయే నామినేటెడ్ పదవులు, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు సాగడం వంటి అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులు, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఎంపీ లిసోయం బాపూరావు బోథ్ నియోజకవర్గ ఇంచార్జి లిఆడే గజేందర్ , గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ..

ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజల సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించేలా కృషి చేయాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, అర్హులైన నాయకులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించడం వంటి అంశాలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు.

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం మార్గదర్శకత్వంలో ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా నాయకులందరితో కలిసి సమన్వయంతో పనిచేస్తామని లిడా. నరేష్ జాదవ్ తెలిపారు.

# చింతకాని మండల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశం

- మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో
- కన్నె బోయిన గోపి యాదవ్
- చింతకాని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశం మన ప్రియతమ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో నేడు అనగా 27 అక్టోబర్ 2026 నాడు సాయంత్రం 4 :30 గంటలకు చింతకాని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరుగును

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ మధిర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొట్ల నాగేశ్వరరావు పాల్గొనుదురు

కావున చింతకాని మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బి ఎల్ ఏ లు, జోనల్ ఇన్చార్జిలు , ప్రజా ప్రతినిధులు,మండల, జిల్లా కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం .

# కొమురం భీం ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం -- అల్లూరి సంజీవరెడ్డి

**సికె.న్యూస్. అదిలాబాద్:**జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గోండు వీరుడు కొమురం భీం గారు -- ఘన నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన గోండు వీరుడు కొమురం భీం గారి వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురం భీం చౌరస్తాలో ఉన్న కొమురం భీం గారి విగ్రహానికి మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సంజీవరెడ్డి మాట్లాడుతూ, ఆదివాసీల హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం నిజాం పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన గొప్ప విప్లవ యోధుడు కొమురం భీం గారు అని కొనియాడారు. ఆదివాసీ ప్రజలకు జల్, జంగల్, జమీన్‌పై సంపూర్ణ హక్కులు ఉండాలని నినదిస్తూ ఆయన సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. కొమురం భీం గారు ఇచ్చిన నినాదం నేటికీ ఆదివాసీ సమాజానికి స్ఫూర్తినిస్తూ, తమ హక్కుల సాధన కోసం పోరాడే ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు.కొమురం భీం గారు తన జీవితాన్ని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితం చేశారని, అణచివేతకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం, చేసిన త్యాగాలు భావితరాలకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అల్లూరి సంజీవరెడ్డి గారు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, వారి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, సమాన హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కొమురం భీం గారి ఆశయాలను కేవలం స్మరించుకోవడమే కాకుండా, ఆయన చూపిన బాటలో నడుస్తూ ఆదివాసీ ప్రజల ఆత్మగౌరవాన్ని



కాపాడేందుకు, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కొమురం భీం గారి త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాజీ డీసీసీబీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా గారు, జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ఇన్‌చార్జ్ గౌలి సంజీవ్ కుమార్ , రాష్ట్ర ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు దుర్గం శేఖర్ కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ ఎస్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు గారు, జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేశ్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బండి దేవిదాస్ చారి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కొమురం భీం గారికి ఘనంగా నివాళులర్పించారు.

# ఉమ్మడి జిల్లా స్థాయిలో ఖేడ్ మైనారిటీ గురుకుల విద్యార్థుల పతకాల పంట - రాష్ట స్థాయి కి దూసుకెళ్లిన కుస్తీ వీరులు




**అక్టోబర్ (27) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**సంగారెడ్డి జిల్లా నిజాంపేట పాఠశాల మైదానంలో ఈ రోజు జరిగినటువశీటి ఉమ్మడి మెదక్ జిల్లా ూ+ఖీ కుస్తీ పోటీల్లో ఖేడ్ పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-19 విభాగంలో ఐదుగురు విద్యార్థులు (ఫహీం, శివ, అమన్, అయాన్, భూమేష్) బంగారు పతకాలు,ఒకరు (రేహాన్) వెండి పతకం సాధించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని, ఈ ఐదుగురు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక అయినట్టు జిల్లా కళాశాలల ూ+ఖీ ప్రధాన కార్యదర్శి గణపతి, కుస్తీ కోచ్ మూడ్ జైపాల్, పీడీ విఠల్ నాయక్ తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పీడీ లు పి.ఇ.టి లు మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

# రేవూరి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన నివేజికవర్గ సమన్వయకర్త

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి**



**గరిడేపల్లి: సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రేవూరి వీరస్వామి తండ్రి రేవూరి వెంకటయ్య ఐదు రోజుల క్రితం మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి గ్రామానికి వెళ్లి వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రేవూరి వీరస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, నేరేడుచర్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చందమల్ల జయబాబు, హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ డైరెక్టర్ పిడమర్తి అంజి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల నాగయ్య, సీనియర్ నాయకులు దేవరం సైదిరెడ్డి, నూకల వెంకటరెడ్డి, రెడబోతు శ్రీనివాస్‌రెడ్డి, రేవూరి సైదులు, రేవూరి నవీన్, రేవూరి నాగబాబు, రేవూరి నాగేంద్రబాబు, కుంభజడ నవీన్, గోళ్ల వీరయ్య, అమరబోయిన వీరయ్య, ఠాగూర్, నిమ్మల వీరస్వామి, నిమ్మల శ్రీను, పిట్ట మురళి, చిలక సైదులు తదితరులు పాల్గొన్నారు



**సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్** అదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసీ వీరయోధుడు కొమురం భీం వర్ధంతి సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ, కొమురం భీం ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ కోసం నిర్భయంగా పోరాడిన గొప్ప యోధుడని పేర్కొన్నారు. "జల్, జంగల్, జమీన్"నినాదంతో గిరిజనుల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.కొమురం భీం త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ సమాజ అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు.వీరుల త్యాగాలు చిరస్మరణీయం... కొమురం భీం పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం.ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు పాయల్ శరత్, జిల్లా ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాంచజన్య సభను ఈనెల 30న విజయవంతం చేయాలి.

**ముత్నూర్‌లో కొమురం భీం విగ్రహానికి నివాళులు.. కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు**



**సికె.న్యూస్. అదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ముత్నూర్ గ్రామంలో తెలంగాణ రక్షణ సేన ూ=ూ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోథ్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రాథోడ్ బాపురావు గారితో కలిసి కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేస్లాపూర్‌లోని ప్రసిద్ధ నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 30న ఇంద్రవెల్లి లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కొమురం భీం ఆశయాలు, ఆదివాసీల హక్కుల సాధన కోసం సాగిన పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నాయకులు నివాళులర్పించారు. అనంతరం నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఇదిలా ఉండగా, ఈ కార్యక్రమంలో దీ=ూ పార్టీ నాయకులు తుండు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గెడాం భారత్ తన అనుచరులతో కలిసి తెలంగాణ రక్షణ సేన ూ=ూ పార్టీలో చేరారు. రాష్ట్ర జిల్లా నాయకులు వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు కల్పిస్తూ, పార్టీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, జిల్లా నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అందరం ఒక్కటిగా పోరాడుదాం,మన గళాన్ని బలంగా వినిపిద్దాం.




**సీకే న్యూస్ ప్రతినిధి: బొర్రా రాజు :**నవంబర్ 1 - ఛలో ఢిల్లీ ప్రజా పాదయాత్ర - మహా ర్యాలీలో అందరం కలిసికట్టుగా పోరాటం చేద్దాం..ఓటును రక్షించుకుందాం - దేశాన్ని కాపాడుకుందాం..
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు పారిజాత నర్సింహా రెడ్డి గారి అధ్యక్షతన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓట్ బచావో దేశ్ బచావో ప్రచార కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మరియు జిల్లా స్థాయి సంయుక్త సమన్వయ సమావేశం కార్యక్రమంలో కేరళ రాష్ట్రం నుండి ఏఐసీసీ అబ్జర్వర్ మోహన్ కుమార మంగళం మరియు పార్లమెంట్ సభ్యులు,శాసనమండలి సభ్యులు మరియు శాసనసభ సభ్యులు నియోజక వర్గ ఇంచార్జీలు,చైర్మన్లతో కలిసి పాల్గొన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్ నవంబర్ 1వ తేదీన ఢిల్లీ రాంలీలా మైదానంలో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్ర ఏ రేవంత్ రెడ్డి ,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,డిసిసి అధ్యక్షులు పారిజాత నరసింహ రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రతిఒక్క కార్యకర్త,నాయకుడు సైనికుడిలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు..
ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గనీకి చెందిన టిపిసిసి ,డిసిసి నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య,,

**కూలీ చేస్తేగానీ కుటుంబం నడవదు,**



**(సీ కే న్యూస్) చేగుంట,** చేగుంట గ్రామానికి చెందిన టేకి నర్సింలు వయస్సు 21 సం,తండ్రి గౌరయ్య, కులం బేడ బుడగ జంగం, వృత్తి కూలిపని సుమారు రెండు సంవత్సరాల నుండి మద్య త్రాగుటకు బానిసై,నిన్న ఆదివారం నాడు రాత్రి ఎనిమిది గంటలకు మద్యం సేవించి తిరిగి ఇంటికి వచ్చి తన తల్లితో గొడవ పడి ఇంట్లో నుండి బయటకు వెళ్లి వడియారం రైల్వే స్టేషన్ సమీపంలో గల వెంచర్ వద్ద చెట్టుకు చీరతో ఉరివేసుకొని మరణించారు, ఇట్టి విషయంలో మృతుని తల్లి టేకి యాదమ్మ ఫిర్యాదు మేరకు, ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించానున్నారు,

# వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల హనుమంతు నాయుడు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :ఈరోజు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం తుమ్మలపల్లి,బల్గెర ,మల్దకల్ మండలం పెద్దపల్లి గ్రామాల్లో మరియు అయిజ మున్సిపాలిటీ పరిధిలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహాలకు కొబ్బరికాయ కొట్టి,ప్రత్యేక పూజలు నిర్వహించి, పూలమాల వేసి, ఘనంగా నివాళు లర్పించారు..... అనంతరం,వివిధ గ్రామాల సర్పంచులు,వాల్మీకి కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు....అదే విధంగా,గట్టు మండలం తుమ్మలపల్లి గ్రామంలో వాల్మీకి ఊరేగింపు ర్యాలీలో బాసు శ్యామల పాల్గొన్నారు ...
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...
రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని కొనియాడారు.వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం అని, మన వాఙ్మయంలో ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి అని అన్నారు....
వాల్మీకి మహర్షి ఆశీస్సులతో వాల్మీకి సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు....
ఈ కార్యక్రమంలో సర్పంచులు,నాయకులు,వాల్మీకి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**మలిదశ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంరెడ్డి శంబిరెడ్డి**



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతెలంగాణ మలిదశ ఉద్యమకారులను అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సూర్యాపేట జిల్లా మలిదశ ఉద్యమకారుల సంఘం ప్రధాన కార్యదర్శి వీరం రెడ్డి శంబిరెడ్డి అన్నారు ఈరోజు హైదరాబాదులో సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను నెరవేర్చకపోవడంతో సీఎం ఇల్లు ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన ఉద్యమకారులను హౌస్ అరెస్ట్ చేశారు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

## 2008 సం,లో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు ఇంటి నంబర్లు ఎప్పుడు

- 18 ఏళ్లుగా నిరుపేదలకు ఎదురుచూపులేనా
- ఇళ్లు నిర్మించుకున్నా.. ఇంటి నంబర్లు కరువు
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివశేఖర్




**సికె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి:**చిన్నంబావి మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు 2008 సం,లో అప్పటి ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. అట్టి స్థలాలు కొంతమంది లబ్ధిదారులు అమ్ముకోవడం జరిగింది, కొంత మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తయినా వారికి మరియు కొనుగోలు చేసిన వారికి నేటికీ ఇంటి నంబర్లు కేటాయించక పోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివశేఖర్. కొంత మంది లబ్ధిదారులు తమ స్థలాలను ఇతరులకు విక్రయించగా, కొనుగోలు చేసిన వారు అప్పటి నుంచి ఇప్పటివరకు వాటిలో ఇళ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్నారు. అయితే, ఇళ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ గ్రామపంచాయతీ నుంచి ఇంటి నంబర్లు కేటాయించక పోవడం సమస్యగా మారిందని గ్రామ ప్రజలు మరియు శివ శేఖర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నంబర్లు లేక ఇబ్బందులు ఏళ్ల తరబడి కష్టపడి సొంత ఇళ్లను నిర్మించుకున్న ఇప్పటికీ, వాటికి అధికారికంగా ఇంటి నంబర్లు కేటాయించక పోవడం వల్ల ఇళ్లకు సంబంధించిన పంచాయతీ రికార్డులు, ఇతర స్థానిక పరిపాలనా అవసరాల విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని బాధితులు పేర్కొంటున్నారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇళ్లకు నంబర్లు కేటాయించక పోవడంపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. అధికారులు స్పందించాలి. సమస్యకు పరిష్కారం చూపాలి! ఈ సమస్యపై గ్రామ పంచాయతీ అధికారులు, చిన్నంబావి మండల అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. 2008లో మంజూరైన ఇళ్ల స్థలాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, స్థలాల కొనుగోలు, ఇళ్ల నిర్మాణం, వర్తించే నిబంధనలపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హత ఉన్న ఇళ్లకు నిబంధనల ప్రకారం ఇంటి నంబర్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పేదలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు నిర్మించుకున్న ఇళ్లకు గుర్తింపు కల్పించే విషయంలో అధికారులు చొరవ చూపాలని, సమస్యను కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి వదిలేయకుండా నిర్ణీత సమయంలో పరిష్కరించాలని శివ శేఖర్ అధికారులను విన్నవించారు. జిల్లా కలెక్టర్, సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి, అయ్యవారిపల్లి గ్రామంలోని బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇళ్ల స్థలాలకు సంబంధించిన లబ్ధిదారులు మరియు కొనుగోలుదారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్నిక ఏదైనా గెలుపు మనదేనని మధిర గడ్డపై మరోసారి నిరూపించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**




**మధిర అక్టోబర్ 26(సికె)ప్రతినిధి.** కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, ఇంచార్జ్ పొట్ల నాగేశ్వరరావులతో కలిసి పాల్గొన్న చైర్ పర్సన్ మధిర : ఎన్నిక ఏదైనా గెలుపు మనదేనని మధిర గడ్డపై మరోసారి ఘనంగా నిరూపించాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, శాసనమండలి మాజీ సభ్యులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పొట్ల నాగేశ్వరరావులతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను పట్టభద్రులకు వివరించాలని సూచించారు.నవంబర్ 6 లోపు అర్హులైన ప్రతి పట్టభద్రుడి చేత ఓటరు నమోదు పూర్తి చేయించేందుకు నాయకులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ముఖ్యంగా, మహిళా కార్యకర్తలు మరియు నాయకురాళ్లు ఈ ఓటరు నమోదు యజ్ఞంలో ముందుండి, అభ్యర్థి విజయమే లక్ష్యంగా సైనికుల మాదిరిగా శ్రమించాలని ఆమె పిలుపునిచ్చారు.మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, తలుపుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా సెక్రటరీలు మిర్యాల వెంకటరమణ గుప్తా, పులిబండ్ల చిట్టిబాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, సర్పంచులు, పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి... మంత్రి పొంగులేటి



- నిర్ణీత గడువులోగా పనులు పూర్తిచేయాలి
- పనుల పూర్తికి అధికారులు పర్యవేక్షణ చేయాలి
- అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**పాలేరు నియోజకవర్గంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పీ. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఇంజనీరింగ్, ఇరిగేషన్, వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ తదితర శాఖల అధికారులతో మంత్రి సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, నిధుల మంజూరుపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, అభివృద్ధి పనులన్నింటినీ నిర్దేశిత కాలపరిమితిలోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు ఉండకూడదని తెలిపారు. భూసేకరణ, ఇతర సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన విద్యుత్ స్తంభాలను త్వరితగతిన షిఫ్ట్ చేసేలా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలన్నారు.అభివృద్ధి పనుల్లో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం జరిగేలా, భూమికి బదులు భూమి, ఇంటికి బదులు ఇల్లు ఇచ్చే దిశగా వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో పనుల బిల్లుల చెల్లింపుకు ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు ప్రతి నెల 20 కోట్ల నుండి 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.దేశవ్యాప్తంగా ఎల్నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున నీరు, విద్యుత్‌లను అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా క్రమబద్ధీకరించడానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నందున రైతులు రెండో పంట వేయకూడదని వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, స్పష్టమైన సమాచారం అందించాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యుత్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ శేఖర్ రెడ్డి, మెడికల్ ఈ ఈ ఉమామహేశ్వర రావు, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఈఈ లు, డిఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం... మంత్రి పొంగులేటి



- లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు వెంటనే చేపట్టాలి
- నేలకొండపల్లి మండలం ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ చేసిన మంత్రి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/నేలకొండపల్లి:**పేదల స్వంత ఇంటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి రైతు వేదికలో నేలకొండపల్లి మండల లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మంత్రి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తున్నదని అన్నారు. గతంలో పేదలు ఏ ప్రభుత్వ హయాంలోనైనా ఇల్లు కట్టుకోగలమా అని సందేహించేవారని, కానీ నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కలలు నిజమవుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి కులం, మతం, పార్టీ చూడకుండా ఇందిరమ్మ ఇళ్లు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు ఇవ్వగా, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు ఇస్తున్నామని, అలాగే హైదరాబాద్ పట్టణానికి అదనంగా ఒక లక్ష ఇళ్లను మంజూరు చేసి, మొత్తం 8 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తున్నామని అన్నారు. నేలకొండపల్లి మండలంలో మొదటి విడత కింద మంజూరైన 648 ఇళ్లలో సుమారు 620 ఇళ్లు పూర్తయ్యాయని, వివిధ కారణాల వల్ల మిగిలిన ఇళ్లను కూడా త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫైనల్ బిల్లులన్నింటినీ రాబోయే 10 రోజుల్లోగా లబ్ధిదారుల ఖాతాల్లో ఎలాంటి లంచాలకు తావు లేకుండా జమ చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని మంత్రి తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా, అభివృద్ధిని కూడా జోడెడ్ల వలె సమానంగా ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. రైతాంగానికి పూర్తి భద్రత కల్పిస్తూ, మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 72 వేల కోట్ల రూపాయల సున్నా వడ్డీ రుణాలు డ్వాక్రా మహిళలకు అందించామని, నిరుద్యోగ యువతకు 75 వేల ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు మరో 14,000 పైచిలుకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, కరెంటు, నీటి సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రైతన్నలు నష్టపోకూడదనే ఉద్దేశంతో రెండో పంట వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి అన్నారు. అంతకుముందు మంత్రి నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి వరకు 2.5 కిలోమీటర్ల మేర 2.80 కోట్ల అంచనా వ్యయంతో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సొంతిల్లు కలిగి ఉండాలనేదే ప్రభుత్వ ప్రధానాశయమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేదవాడికి పారదర్శకంగా పక్కా ఇల్లు అందిస్తున్నామని తెలిపారు. నేలకొండపల్లి మండలంలో మొదటి విడతలో మొత్తం 688 ఇళ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 620 ఇళ్ల నిర్మాణం పూర్తిగా పూర్తయిందన్నారు. మిగిలిన వాటిలో దాదాపు 60 ఇళ్లు ప్రస్తుతం స్లాబ్ స్థాయిలో ఉన్నాయి. కేవలం 13 ఇళ్లు మాత్రమే వివిధ వ్యక్తిగత/ఇతర పరిస్థితుల కారణంగా కొంత ఆలస్యం అవుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం రెండో విడత ఇళ్లు కూడా మంజూరై వచ్చాయన్నారు. నిజంగా ఇల్లు అత్యవసరంగా ఉన్న అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికే మొదటి ప్రాధాన్యతనిచ్చి పారదర్శకంగా ఇళ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల ఎంపీడీవో ఎర్రయ్య, తహశీల్దార్ రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాకవి వాల్మీకి రచించిన రామాయణం సమాజానికి ఎన్నో విలువలను అందించింది ... వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**మహాకవి వాల్మీకి రచించిన రామాయణం ద్వారా సమాజానికి ఎన్నో విలువలు అందాయని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మహాకవి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మహాకవి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ మహాకవి వాల్మీకి రామాయణాన్ని రచించి, ఆ గ్రంథం ద్వారా సమాజానికి అనేక విలువలను అందించారని పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, నైతిక విలువలను మహాకవి వాల్మీకి మనందరికీ బోధించారని అన్నారు.మహాకవి వాల్మీకి రచించిన రామాయణం కారణంగా మన దేశంలో కుటుంబ వ్యవస్థ పటిష్ఠంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వసుధైక కుటుంబం అనే భావన కూడా రామాయణంలోని విలువలతో ముడిపడి ఉందని పేర్కొన్నారు.మహాకావ్యమైన రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండుగగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. మహర్షి వాల్మీకి జీవిత విశేషాలు, ఆయన రచించిన రామాయణంలోని ఆదర్శాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, వివిధ సంఘాల నాయకులు మల్లికార్జున, రామ చంద్రరావు, దగ్గు శ్రీనివాసరావు, ఉపేందర్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, మల్లేశ్వరరావు, మల్లికార్జున రావు, నర్సయ్య, బీసీ కుల సంఘాల నాయకులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

**పెండింగ్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి -- మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్**



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**

మదనాపూర్, అక్టోబర్ 26: ప్రజావాణిలో అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని మదనాపూర్ మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మదనాపూర్ మండలంలో గత పది వారాలుగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 48 అర్జీలు అందగా, ఇప్పటివరకు 16 పరిష్కరించామని, మరో 32 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణికి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరయ్యే, ఆలస్యంగా హాజరయ్యే మండల స్థాయి అధికారుల వివరాలను సేకరించి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. జారీ చేసిన నోటీసుల ప్రతులను జిల్లా కలెక్టర్‌కు పంపించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు పెండింగ్ అర్జీల పరిష్కార పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీకి ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఎం.డి. సిరాజుద్దీన్ అహ్మద్ స్పష్టం చేశారు.

## తిరుమలాపురం గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తా



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం తిమ్మినేని పాలెం గ్రామం కూలీలు నాగలవంచ రైతు చేనులో పత్తి తీసి వచ్చే క్రమంలో పత్తి కూలీలతో ట్రాక్టర్ కింద పడటంతో త్రీవంగా గాయపడ్డారు సమాచార అందుకున్న 108 సిబ్బంది ప్రధమ చికిత్స చేసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# యాసంగిలో తక్కువ నీటితో పండే పంటలనే సాగు చేయాలి.... మంత్రి తుమ్మల

- సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి
- రఘునాథపాలెం మండలంలోని గ్రామాలకు త్రాగునీటి సరఫరాకు ప్రత్యేక చర్యలు
- మొదటి విడతలో 1,300 పైగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, రెండవ విడతలో మరో 1,100 ఇళ్లు మంజూరు
- రైతుల పొలాలకు రహదారుల నిర్మాణానికి ఇప్పటికే రూ.75 కోట్లు మంజూరు, త్వరలో మరో రూ. 25 కోట్లు
- మల్లేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం, నీటితో నిండిన నల్లకుంట చెరువు సందర్శన



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/రఘునాథపాలెం,** యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం నల్లకుంట చెరువు నీటితో నిండిన సందర్భంగా చెరువు సందర్శించి చెరువులో పూలు వేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గతంలో రఘునాథపాలెం ప్రాంతం ఖమ్మం అర్బన్ మండలంలో భాగంగా ఉండేదని, ఆ సమయంలో ఈ ప్రాంతానికి పంచాయతీ రాజ్ నిధులు అందుబాటులో ఉండేవి కావని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అప్పటి మంత్రి జానారెడ్డిని కోరడంతో రఘునాథపాలెం మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.

**రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు:**

కృష్ణా, గోదావరి నదులకు దూరంగా ఉన్న రఘునాథపాలెం మండలంలో గిరిజన జనాభా అధికంగా నివసిస్తోందని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలను మెరుగు పరిచేందుకు వెంకటాయపాలెం డీప్ కట్ నుంచి మంచుకొండ లిఫ్ట్ ద్వారా 25 చెరువులకు నీటిని అందించే ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. బుగ్గవాగు నుంచి మరో 11 చెరువులకు నీటిని అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 46 మండలాల్లో రఘునాథపాలెం మండలానికి మాత్రమే సాగునీటి సౌకర్యాలు పరిమితంగా ఉన్నాయని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం మండలంలోని కొంత ప్రాంతానికి నీరు అందుతోందని వివరించారు. వచ్చే సీజన్ నుంచి బుగ్గవాగు నీటిని కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువుల్లో నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరుగుతాయని, తద్వారా రైతులు కూరగాయలు, తక్కువ నీటితో పండే పంటలను సాగు చేసేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.

**త్రాగునీటి సరఫరాకు చర్యలు:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలోనే రఘునాథపాలెం మండలంలోని మొత్తం 36 గ్రామాల్లో ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు (ఓహెచ్ఎస్ఆర్) నిర్మించి త్రాగునీటి సరఫరా పథకాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గిపోవడంతో ఆ పథకాలు సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు. ప్రస్తుతం పుట్టకోట నుంచి ప్రత్యేక పథకం ద్వారా రఘునాథపాలెం మండలం మొత్తానికి త్రాగునీటినీ సరఫరా చేస్తున్నామని తెలిపారు. సూపర్ ఎల్‌నినో కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, మండల ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పుట్టకోట నీటి వనరులను నింపాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.త్రాగునీటి అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించు కోవాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున అందుబాటులో ఉన్న నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని, సహజ వనరులను వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు:**

రఘునాథపాలెం మండలంలో మొదటి విడతలో 1,300 పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. రెండవ విడతలో మరో 1,100 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు రాజకీయాలు, పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**రైతుల పొలాలకు రహదారుల నిర్మాణానికి రూ.100 కోట్లు:**

రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేందుకు రహదారుల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.75 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. త్వరలో మరో రూ.25 కోట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో రైతుల పొలాలకు రహదారుల నిర్మాణానికి మొత్తం రూ.100 కోట్ల మేర నిధులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.వీబీ-జీ రామ్‌జీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టాలని సూచించారు.

**యాసంగిలో తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం:**

సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగి సీజన్‌లో వరి సాగుకు నీటి లభ్యత ఉండకపోవచ్చని మంత్రి తెలిపారు. రైతులు ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి, అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. ఉద్యాన పంటలను సంరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పంటలకు అవసరమైన నీటిని పొదుపుగా వినియోగించాలని అన్నారు. పశువులకు కూడా తగినంత నీరు అందేలా చూడాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, నీటిని, విద్యుత్‌ను వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ డీఈ మోతీలాల్, సంబంధిత శాఖల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కరువు కోరల్లో రైతాంగం.. ప్రభుత్వ చర్యలు ఏవి?

- రైతులకు తక్షణ సహాయం అందించాలి.. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
- కరువు పరిస్థితులపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి: సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణలో నెలకొన్న కరువు పరిస్థితులు రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తున్న నేపథ్యంలో, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. చింతకాని మండలం పరిధిలోని నాగులవంచ గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశంలో రైతు సంఘం నాయకులు మద్దినేని బసవయ్య అధ్యక్షానా సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, రైతులకు ఎలాంటి సహాయం అందించబోతుందో స్పష్టంగా ప్రకటించాలని ఆయన కోరారు. పంటల సాగు కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రభుత్వ పనితీరుపై విమర్శలు

కరువు పరిస్థితులు ఏర్పడుతున్నప్పటికీ రైతులకు అవసరమైన సహాయం అందించడంలో ప్రభుత్వం తగిన చొరవ చూపాలని నున్నా నాగేశ్వరరావు సూచించారు. రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కేవలం హామీలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం ఏ విధమైన సహాయం అందిస్తుంది? పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఎప్పుడు చెల్లిస్తుంది? పెట్టుబడి సాయం, సాగునీటి సదుపాయాల కల్పనకు ఎలాంటి చర్యలు తీసుకుంటుంది? అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.



అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

కరువు ప్రభావం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందించాల్సిన సహాయంపై సమగ్రంగా చర్చించేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘాలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణ, దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించి రైతులకు భరోసా కల్పించాలని కోరారు.

రైతులకు తక్షణ సహాయం అందించాలి

కరువు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు పంట నష్టపరిహారం, పెట్టుబడి సాయం అందించాలని నున్నా నాగేశ్వరరావు కోరారు. సాగునీటి సదుపాయాలు మెరుగుపరచడంతోపాటు పశువుల మేత, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. పంటల సాగు కోసం చేసిన అప్పుల భారంతో సతమతమవుతున్న రైతులకు బ్యాంకు రుణాల విషయంలో తగిన ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ అధికారులు గ్రామాలవారీగా పంటల పరిస్థితులను పరిశీలించి, వాస్తవ నష్టాలను అంచనా వేయాలని, అర్హులైన రైతులందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, రైతులకు అందించే పరిహారం, ఆర్థిక సాయం, ఇతర ఉపశమన చర్యల వివరాలను ప్రభుత్వం బహిరంగంగా వెల్లడించాలని అన్నారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి కరువు పరిస్థితులపై సమగ్ర చర్చ జరిపి, రైతులను ఆదుకునేలా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని, ప్రకటించిన సహాయాన్ని ఆలస్యం చేయకుండా రైతులకు అందించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలోమధిర డివిజన్ సెక్రెటరీ మడిపల్లి గోపాలరావు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్న వెంకటేశ్వర రావు, మండల సెక్రెటరీ దేశ బోయిన ఉపేందర్, సీనియర్ నాయకులు వచ్చాయి జానకి రాములు, మండల కమిటీ సభ్యులు తోటకూర వెంకట నర్సయ్య, మద్దిని బసవయ్య, ఆళ్ల మాధవరావు, సీనియర్ నాయకులు కాటబత్తిని వీరబాబు ,ఓబి అచ్చయ్య, పులి ఎగ్ నారాయణ,లింగం కోటి ,సీతారామ రెడ్డి, కంద బోస్, గడ్డం కోటేశ్వరావు, రౌత్ అప్పారావు, నరేష్, నక్కన బోయిన శాంతారావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

# జీవిక స్టీల్ ఫ్యాక్టరీ వల్ల గాలి నీరు కాలుష్యం,ప్రజల ఆరోగ్యం పర్యావరణ రక్షణ,

**స్టీల్ కంపెనీ వద్దు. ఆరోగ్యం ముద్దు,**
**కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం విలవిల,**
**అధికారులు చర్యలు చేపట్టాలి,**
**ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**అక్టోబర్ 26 (సీకే న్యూస్) చేగుంట :** చేగుంట మండల కేంద్రంలోని చేగుంట పట్టణ అనంత సార్ గ్రామాల మధ్య ఉన్న జీవిత స్టీల్ కంపెనీల వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని, దీనివల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,

జీవిక స్టీల్ కంపెనీల నుండి వెలువడే విషపూరిత పొగ, దుమ్ము, రసాయన వ్యర్థాల వల్ల గాలి, నీరు కలుషితమవుతున్నాయని, అన్నారు, బి,కొండాపూర్ సర్పంచ్ రంగయ్య గారి రాజిరెడ్డి మాట్లాడుతూ జీవిక కంపెనీతో చిన్నారులకు వృద్ధులు శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారనీ తెలిపారు,

మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ

పరిశ్రమల వల్ల కొద్ది మందికి ఉపాధి లభిస్తుందనే మాట నిజమే కానీ, వేలాది మంది ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడం సరికాదని, స్టీల్ కంపెనీ వద్దు ఆరోగ్యం ముద్దు అంటూ స్థానికులు నినాదాలు చేస్తున్నారు.



మండల అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ,

ఇప్పటికైనా ప్రభుత్వం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు స్పందించి స్టీల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ఉప సర్పంచ్లు సీనియర్ నాయకులు అనంతసాగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# బెక్కెం హైస్కూల్‌లో 1997--98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 8 మంది ఉపాధ్యాయులు.. 21 మంది పూర్వ విద్యార్థుల కలయికతో పాత జ్ఞాపకాలకు జీవం



**సి కే న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి** చిన్నంబావి మండల పరిధిలోని బెక్కెం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. చదువు నేర్పిన గురువులు ఒక వైపు.. వారిచేతిలో తీర్చిదిద్దుకున్న శిష్యులు మరోవైపు.. కాలం మారినా, వయసు పెరిగినా, విద్యార్థి జీవితంలో గురువుల స్థానం ఎప్పటికీ ప్రత్యేకమేనని చాటిచెప్పేలా బెక్కెం హైస్కూల్‌లో 1997--98 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 మంది ఉపాధ్యాయులు, 21 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

**గురువులే జీవితానికి మార్గదర్శకులు!**

విద్యార్థి జీవితంలో పాఠశాల విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అక్షర జ్ఞానాన్ని అందించడమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు, సమయపాలన, సమాజం పట్ల బాధ్యత వంటి సద్గుణాలను నేర్పేది గురువులే. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించే గురువుల పాత్ర వెలకట్టలేనిది. అలాంటి గురువులను ఎన్నో సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకోవడం పూర్వ విద్యార్థుల్లో ఆనందాన్ని నింపింది.

**మధుర జ్ఞాపకాలకు వేదికగా పాఠశాల!**

1997--98 విద్యా సంవత్సరంలో బెక్కెం హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి తమ పాఠశాల రోజుల అనుభవాలను గుర్తు చేసుకున్నారు. తరగతి గదుల్లో గడిపిన క్షణాలు, గురువుల బోధనలు, స్నేహితులతో పంచుకున్న అనుభూతులు, విద్యార్థి దశలోని మధుర స్మృతులను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. ఎన్నో సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుంటూ, ఆనాటి స్నేహబంధాలను మరోసారి గుర్తుచేసుకున్నారు. కాలంతోపాటు జీవితాల్లో అనేక మార్పులు వచ్చినప్పటికీ, పాఠశాల నాటి అనుబంధాలు మాత్రం చెక్కుచెదరలేదని ఈ సమ్మేళనం చాటిచెప్పింది.

**గురుశిష్య బంధానికి నిలువుటద్దం!**

గురువులకు, విద్యార్థులకు మధ్య ఉండే అనుబంధం కేవలం చదువుకే పరిమితం కాదు. అది జీవితాంతం కొనసాగే ఆత్మీయ బంధం. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినా, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించడం వారి సంస్కారానికి నిదర్శనం. అదే విధంగా, తాము బోధించిన విద్యార్థులు తిరిగి వచ్చి ఆప్యాయంగా పలకరించడం ఉపాధ్యాయులకు ఎంతో సంతోషాన్నిచ్చే విషయం. పాఠాలు నేర్చుకున్న పాఠశాలలోనే జీవిత పాఠాలు నేర్పిన గురువుల సమక్షంలో పాత జ్ఞాపకాలను పంచుకోవడం ఈ ఆత్మీయ సమ్మేళనానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం గురువుల పట్ల గౌరవాన్ని, స్నేహితుల పట్ల ఆప్యాయతను, పాఠశాల పట్ల మమకారాన్ని మరోసారి చాటిచెప్పింది.

**విద్యార్థుల ఐక్యతకు ప్రతీకగా సమ్మేళనం!**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా, పాత స్నేహాలను పునరుద్ధరించడానికి, గురువుల సేవలను స్మరించుకోవడానికి, భవిష్యత్తులోనూ పరస్పర సహకారంతో ముందుకు సాగడానికి దోహద పడతాయి. బెక్కెం హైస్కూల్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనం గురుశిష్య అనుబంధానికి, స్నేహ బంధాల మాధుర్యానికి ప్రతీకగా నిలిచింది. మొత్తంగా.. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన గురువులు, శిష్యుల కలయికతో బెక్కెం హైస్కూల్ ప్రాంగణం ఆత్మీయతకు, ఆనందానికి, మధుర జ్ఞాపకాలకు వేదికగా మారింది.

# చెట్టు ఎక్కి ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని కాపాడిన డయల్ 100 కానిస్టేబుల్ భుజంగ్

- సమయస్ఫూర్తితో స్పందించి బాధితుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్
- కానిస్టేబుల్ భుజంగ్‌ను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సికె..న్యూస్.ఆదిలాబాద్** ఆదిలాబాద్ పట్టణంలోని మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని కేఆర్‌కే కాలనీలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తిని డయల్ 100 కానిస్టేబుల్ భుజంగ్ సమయస్ఫూర్తితో స్పందించి కాపాడారు.

కేఆర్‌కే కాలనీకి చెందిన ఒక వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా మనస్తాపానికి గురై చెట్టుకు తాడు కట్టుకొని ఆత్మహత్యకు యత్నిస్తున్నట్లు డయల్ 100కు సమాచారం అందింది. దీంతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ భుజంగ్ వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలో ఘటనాస్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని గమనించిన ఆయన వెంటనే చెట్టు ఎక్కి తాడును తొలగించి, బాధితుడిని సురక్షితంగా కిందకు దించి ప్రాణాలు కాపాడారు. సకాలంలో స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ భుజంగ్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పోలీసుల విధి కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి వారి ప్రాణాలను కాపాడటంలోనూ ముందుండాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయస్ఫూర్తి, మానవతా దృక్పథం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని జిల్లా పోలీసు శాఖ సూచించింది.

# ఆలస్యం అచ్చయ్యకు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఘన నివాళి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** అనారోగ్యంతో మృతి చెందిన ఆలస్యం అచ్చయ్య కర్మకాండల సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఇతర పార్టీ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల నాగలవంచ గ్రామానికి చెందిన ఆలస్యం రవి తండ్రి అచ్చయ్య మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ సెక్రెటరీ మడిపల్లి గోపాలరావు,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పొన్న వెంకటేశ్వర రావు, మండల సెక్రెటరీ దేశ బోయిన ఉపేందర్, సీనియర్ నాయకులు వచ్చాయి జానకి రాములు, మండల కమిటీ సభ్యులు తోటకూర వెంకట నర్సయ్య, మద్దిని బసవయ్య, ఆళ్ల మాధవరావు, సీనియర్ నాయకులు కాటబత్తిని వీరబాబు ,ఓబి అచ్చయ్య, పులి ఎగ్ నారాయణ,లింగం కోటి ,సీతారామ రెడ్డి, కంద బోస్, గడ్డం కోటేశ్వరావు, రౌత్ అప్పారావు, నరేష్, నక్కన బోయిన శాంతారావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గోపన్‌పల్లి విలేజ్ వీకర్ సెషన్ తండా శ్మశానవాటికలో మట్టి, చెత్త తొలగింపు



**సీకే న్యూస్ ప్రతినిధి: బొర్రా రాజుశేరిలింగంపల్లి నియోజకవర్గం :** నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి విలేజ్ వీకర్ సెక్షన్ తండా శ్మశానవాటికలో మట్టి, చెత్త పేరుకుపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను శంకరి రాజు ముదిరాజ్ నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన రాగం హరి శంకర్ యాదవ్ ఇటీవల జోనల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించి, సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ నేపథ్యంలో నేడు జీహెచ్ఎంసీ అధికారులు భారీ జేసీబీ సహాయంతో శ్మశానవాటికలో పేరుకుపోయిన మట్టి, చెత్త కుప్పలను తొలగించే పనులు చేపట్టారు.
రాగం హరి శంకర్ యాదవ్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా రాగం హరి శంకర్ యాదవ్ ,శంకరి రాజు ముదిరాజ్, బి. పోచయ్య, ములగిరి సత్యనారి, యాదయ్య, నరసింహ, రమేష్, మహేష్, అగ్గమయ్య, జోగు ఈశ్వరయ్య, శంకరి వీరస్వామి,మల్లేష్,రమేష్,రాము,నర్సింహా , నరేష్ తదితరులు అక్కడే ఉండి పనులను పరిశీలించారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు...

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- గ్రామాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తాం
- కూసుమంచి మండలం గోరీలపాడు తండా నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/కూసుమంచి** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండలం గోరిల్లపాడు తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామానికి డబల్ రోడ్డు, పొలాలకు వెళ్లే దారులు, స్మశాన వాటికల ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఎల్2, ఎల్3, ఎల్1 లలో అర్హులైన పేదవాళ్లకు ఎవరికైనా పొరపాట్లు ఉంటే సరిదిద్ది ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నవారికైనా, అర్హులైతే ఈ ప్రభుత్వంలో ఇళ్లు ఇవ్వకుండా ఉండేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని, ఇప్పుడు రెండో విడత, ఆపై మూడు, నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇస్తామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, సన్న వడ్లు పండించిన రైతన్నలకు మద్దతు ధరతో పాటు బోనస్, ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, తెల్ల రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి ఎంపీడీవో జస్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, స్థానిక సర్పంచ్ బానోత్ సరస్వతి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనానికి యోగా ఎంతో అవసరం: శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్




**సీకే న్యూస్ ప్రతినిధి: బొర్రా రాజు శేరిలింగంపల్లి , గుల్మోహర్ పార్క్** శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్కులో తొమ్మిదేళ్లుగా నిరంతరాయంగా ఉచిత యోగా శిక్షణ నిర్వహిస్తున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు కంటెస్టెడ్ ఎమ్మెల్యే వి. జగదీశ్వర్ గౌడ్, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గుల్మోహర్ పార్కులో ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహిస్తున్న ఉచిత యోగా శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు.
ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా 30 నుంచి 60 నిమిషాల వరకు యోగా, ప్రాణాయామం చేయడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడంతో పాటు మానసిక ప్రశాంతతను పొందవచ్చని తెలిపారు. చిన్నతనం నుంచే యోగాపై అవగాహన పెంచుకుంటే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని అన్నారు.
బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, శరీరాన్ని, మనసును సమతుల్యంగా ఉంచే గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక చురుకుదనం పెరుగుతాయని, ఒత్తిడిని నియంత్రించుకోవడానికి, ఏకాగ్రతను మెరుగుపరుచుకోవడానికి, ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించడానికి దోహదపడుతుందని తెలిపారు.
ప్రస్తుత కాలంలో పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి కారణంగా అనేకమంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో యోగా, ధ్యానం, ప్రాణాయామం, సమతుల్య ఆహారం, తగినంత నిద్రకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
“ఆరోగ్యమే మహాభాగ్యం -- యోగా మన జీవితానికి వరం” అని పేర్కొంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, రోజువారీ జీవితంలో యోగాకు సమయం కేటాయించాలని పిలుపునిచ్చారు.
తొమ్మిదేళ్లుగా ప్రజల ఆరోగ్యం కోసం యోగా గురువుల సేవలుగుల్మోహర్ పార్కులో గత తొమ్మిదేళ్లుగా ప్రతిరోజూ ఉదయం ఉచితంగా యోగా శిక్షణ అందిస్తున్న యోగా గురువులు నూనె సురేందర్ జీ, గారెల వెంకటేష్ జీ సేవలను బేరి రామచందర్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా తమ విలువైన సమయాన్ని కేటాయిస్తూ, ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు యోగాను నేర్పిస్తున్న గురువుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యోగా గురువుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ప్రతి కాలనీలో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యోగా గురువులు నూనె సురేందర్ జీ, గారెల వెంకటేష్ జీ మాట్లాడుతూ, యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఒత్తిడిని నియంత్రించుకోవడానికి, శరీర సౌలభ్యాన్ని పెంచుకోవడానికి, నిద్ర నాణ్యతను మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుందని వివరించారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి సాధనలను సరైన పద్ధతిలో నేర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ శారీరక సామర్థ్యానికి అనుగుణంగా సాధన చేయాలని సూచించారు. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతో యోగాను కొనసాగించాలని తెలిపారు. యోగా వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని, ఆరోగ్యకరమైన జీవనశైలికి సహాయక సాధనమని వివరించారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే సాధన అని, చిన్నారుల నుంచి పెద్దల వరకు తమకు తగిన విధంగా యోగా నేర్చుకోవాలని నాయకులు సూచించారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు కుటుంబ సభ్యులకు కూడా మంచి అలవాట్లను పరిచయం చేయవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యేగా పోటీ చేసిన నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్, బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్‌తో పాటు యోగా శిక్షకులు, నేతాజీ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళా సోదరీమణులు, యువజన నాయకులు, చిన్నారులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
యోగా చేద్దాం -- ఆరోగ్యంగా జీవిద్దాం -- ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం

# సిద్దాపూర్ డంపింగ్ యార్డు ను రద్దు చేయాలి

- ఇది సిద్దాపూర్ సమస్య కాదు షాద్ నగర్ నియోజక వర్గ ప్రజల సమస్య.
- స్థానిక శాసన సభ్యులు డంపింగ్ యార్డు ను రద్దు చేయించాలి.
- కొందూటి నరేందర్ , షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్.
- రిలే నిరహార దీక్షలో పాల్గొన్న సిద్దాపూర్ గ్రామ విశ్వ కర్మ సంఘం.



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో డంపింగ్ యార్డు రద్దు చేయాలని సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ (రాణవ్రా జీూజ) ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరహార దీక్షలు 23 రోజులకు చేరుకున్నాయి. ఈ రిలే దీక్షలకు సిద్దాపూర్ గ్రామంలో ఉన్న విశ్వ కర్మలు,స్వర్ణ,కారులు,కుటుంబాలతో వచ్చి రిలే నిరహార దీక్ష లో పాల్గొనటం విశేషం. గ్రామంలో ఉన్న విశ్వ కర్మ సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ దీక్షలకు విశ్వ కర్మ సంఘం తరుపున షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్ పాల్గొని పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్,మాట్లాడుతూ. సిద్దాపూర్ డంపింగ్ యార్డు ను రద్దు చేయాలని, ఇది ఒక సిద్దాపూర్ సమస్య కాదు అని, షాద్ నగర్ నియోజక వర్గ సమస్య అన్నారు. ఈ డంపింగ్ యార్డు జీవో 641 ను ఎంఎల్ఏ రద్దు చేయించే బాధ్యత తీసుకోవాలని కోరారు.. గతంలో జరిగిన కార్యక్రమాలలో కూడా పాల్గొన్నాను , ఈ ఉద్యమానికి పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొనటం విశేషం అని కొనియాడారు.. విశ్వ కర్మలు ఉద్యమాలకు పెట్టింది పేరు అని, ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంత చారి తెగింపు మాలో ఉందన్నారు. మా విశ్వ కర్మలు ఈ ఉద్యమంలో విజయవంతం అయ్యే,వరకు,ముందుంటున్నరు
సిద్దాపూర్ విశ్వ కర్మ సంఘం గ్రామ అధ్యక్షులు గన్నోజు జనార్దనా చారి మాట్లాడుతూ... గ్రామం ఉంటేనే మనం ఉంటామని, ఈ డంపింగ్ యార్డు వల్ల గ్రామమే లేకుండా పోతుంది కాబట్టి మేము మా కుల సంఘంగా ఈ ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ముందుకు వచ్చామన్నారు. ప్రజలందరూ తమ తమ రాజకీయాలను పక్కన పెట్టి డంపింగ్ యార్డు రద్దు అయ్యే వరకు పోరాటంలో కలసి రావాలని కోరారు. ఈ పోరాటంలో మేము ముందువరుసలో ఉంటామని, డంపింగ్ యార్డు రద్దు అయ్యే వరకు జేఏసి ఆధ్వర్యంలో పోరాడటం చేస్తాం అన్నారు.
ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ (రాణవ్రా జీూజ) చైర్మన్ రాంబాల్ నాయక్, కో చైర్మన్ లు ఎమ్మే సత్యనారాయణ, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, వడ్డే బాలయ్య, బుక్యా రంజిత, కో కన్వీనర్ గూని మహేష్, గ్రామ అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీదరా చారి, నరేందర్ రెడ్డి, నాగేష్ మరియు సిద్దాపూర్ గ్రామ విశ్వకర్మ సంఘం నాయకులు కమ్మరి జనార్దనా చారి, తల్లోజి హరికృష్ణా చారి, గన్నోజి కొండల్ చారి,శ్రవణ్,చారి,ఆంజనేయులు చారి, నరసింహా చారి, గన్నోజు ఉమ, కమ్మరి లక్ష్మీ, గన్నోజు వసంత, వనజ, లక్ష్మమ్మ, శ్రీలేఖ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26:** హైదరాబాద్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్‌ను తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన షాద్‌నగర్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస చారిని కేంద్ర మంత్రికి పరిచయం చేశారు. ఈ భేటీలో షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిలబడి చురుకుగా పనిచేయాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ, హరీష్ ముదిరాజు, శ్రీకాంత్ యాదవ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజుపేటలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తరలింపు



**సికె న్యూస్ ప్రతినిధి** రాజుపేట, కూసుమంచి మండలం: రాజుపేట గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని మరో సురక్షిత ప్రదేశానికి తరలించారు. గ్రామ సర్పంచ్ బానోత్ మహేష్ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ వల్ల గ్రామ ప్రజలకు, అక్కడ నివసించే కుటుంబాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని గుర్తించిన అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు జాగ్రత్తగా దానిని తరలించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ గ్రామ ప్రజలు మాట్లాడుతూ, సమస్యను గుర్తించి స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించేందుకు కృషి చేసిన గ్రామ సర్పంచ్ బానోత్ మహేష్, ఉప సర్పంచ్ సోలిపురం ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ, మూత్తరావు పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, పనిని విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ప్రాణాలు, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమస్యను పరిష్కరించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, విద్యుత్ శాఖ సమన్వయంతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ప్రజల భద్రతే ప్రథమ లక్ష్యంగా, రాజుపేట గ్రామ అభివృద్ధే ధ్యేయంగా గ్రామపంచాయతీ పనిచేస్తుందని సర్పంచ్ బానోత్ మహేష్ తెలిపారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని.చిన్నారిని ఆశీర్వదించిన మండల చింతకాని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నె బోయిన గోపిలియాదవ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** .చింతకాని మండలం బస్వాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడాల భాస్కర్– రమాదేవి దంపతుల కూతురు పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి వర్షిత ను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ . ఈ కార్యక్రమంలో సోమ సత్యనారాయణ ,దొడ్డ రమేష్, కుక్కల నాగరాజు, వంగూరి నాగేష్, దొడ్డ తరుణ్ ,అందే నరసింహారావు, ఈ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ చింతలపాటి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.